

వైఎస్ఆర్

కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు హాజరుకావాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రతి మూడవ శనివారం నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు హాజరుకావాలని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ప్రేమంత కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ కాంప్లెక్స్ సమావేశాలను తనిఖీ చేశారు. ముందుగా ఆయన కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్న తరగతి గదిలో ఉపాధ్యాయుల మధ్య బోధనాభ్యాసన చర్చా విషయాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయులు తయారు చేస్తున్న టీచర్ లర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు రమణమూర్తి, నరసింహరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముబీన, రెహానా పాల్గొన్నారు.

నిమ్మ ధర పతనం


- గతేడాది కిలో రూ.100.. ప్రస్తుతం రూ.10
- నిమ్మకాయలను పొలంలోనే వదిలేస్తున్న వైనం
- ఎకరాకు రూ.50 వేలకు పైగా నష్టం
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

నిమ్మకాయల ధర పాతాళానికి పడిపోయింది. మార్కెట్లో కేజీ నిమ్మకాయల ధర రూ. 10 మాత్రమే రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కోత కూలీల ఖరులు, రవాణా ఖర్చులు కూడా రాక పోవడంతో రైతులు నిమ్మకాయలను కోత కోయకుండానే తోటల్లో చెట్లపై వదిలేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు 1960 ఎకరాలలో నిమ్మ తోటలను రైతులు సాగు చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో 480 ఎకరాలలో సాగులో ఉంది. మార్కెట్లో నిమ్మకాయం ధర ఒక్క సారిగా పాతాళానికి పడి పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 10 రోజుల్లోనే కేవలం కిలో 10 రూపాయలకు పడి పోయింది. పెట్టుబడులు కూడా చాకపోవడంతో చేసేదేమి లేక రైతులు నిమ్మకాయలు కోయకుండానే తోటల్లోనే పదిలివేస్తున్నారు. మరికొంత ముంది రైతులు కోత కోసి తక్కువ రెయితే విక్రయిస్తున్నారు. గత ఏడాది ఇదే సీజన్లో కిలో రూ.100 నుంచి రూ.120 వరకు ధర పలికింది. రైతులు లాభాలు గడించారు. ఈ ఏడాది నిమ్మసాగు రైతులు ధర పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఎకరానికి పెట్టుబడి రూ.50 వేలు కాగా, కోత కూలీల ఖర్చు మరో రూ.30 వేలు అవుతుంది. దిగుబడి ఉన్నా ధర లేకపోవడంతో ఎకరం పొలం లోనే నిమ్మకాయలు అమ్మకాలు చేస్తే రూ.30 వేల నుంచి రూ.10 వేలు మాత్రమే వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన ఎకరాకు సరాసరి రూ.60 వేలు వరకు నష్టం వస్తోందని నిమ్మ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నిమ్మకాయల పంట బాగా దిగుబడి రావటం, మార్కెట్లో ధర ఉండటంతో వచ్చిన దిగుబడిని రైతులే మదనపల్లె, తాడిపత్రి మార్కెట్లకు తరలించి అమ్మకాలు సాగించారు. ఈ ఏడాదిలో గత నెల రోజుల నుంచి ముమ్మరంగా నిమ్మకాయల కోతలు వచ్చాయి. కోతలు వచ్చిన దగ్గర నుండి రైతుకు ఆశించిన ధర దక్కడం లేదు. ఒక వైపు తోటలో వచ్చిన తెగుళ్లను కాపాడుకోవడానికి ఎక్కువగా మందుల పిచికారీ చేశారు. దీంతో పంటకు ఎక్కువగానే ఖర్చయింది. తీరా దిగుబడి వచ్చేసరికి మార్కెట్లో ధర లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం తాడిపత్రి, మదనపల్లె మార్కెట్‌కు తీసుకు వెళ్లాలంటే కనీసం కోత, కూలీ ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు. సాగు చేసిన రైతులు కుటుంబ సభ్యులతో కలిసి కాయలు కోసి సమీపంలోని వేంపల్లి, ప్రొద్దుటూరు, మైదుకూరు, ఆళ్లగడ్డ ప్రాంతాలకు తీసుకెళ్ళి విక్రయిస్తున్నారు. కనీసం నిమ్మకాయలు తీసుకువెళ్లిన ఆటోల బాడుగ కూడా వచ్చే పరిస్థితి లేదని, ఈ ఏడాదికి ఎకరాకు రూ.50 వేల నుండి రూ.60 వేల వరకు నష్టం వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సాగులో ఉన్న నిమ్మ తోట



నిమ్మకాయలను కొనేవారే లేరు

మూడేళ్లుగా ఐదు ఎకరాల్లో నిమ్మసాగు చేస్తున్నా. ఈ ఏడాది కిలో రూ.8 నుంచి రూ.10 మాత్రమే ధర ఉంది. కనీసం కోత, కూలీల ఖర్చులు కూడా వచ్చే పరిస్థితులు లేవు. ఎకరానికి సాగు, మందుల ఖర్చులు కలిపి రూ.50 వేలు, చివరగా కోత కూలీల ఖర్చు మరో రూ.60 వేలు అయ్యింది. మార్కెట్‌లో ధరలేక నిమ్మకాయలను తోటలోనే వదిలి వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

- తమ్మిశెట్టి హరినాథ్, రైతు సింహాద్రిపురం మండలం.

గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

నాలుగు ఎకరాలలో నిమ్మ సాగును చేశాను. ధరలు నిలకడగా లేకపోవడంతో దిగుబడి వచ్చినా మంచి లాభాలు పొందలేకపోతున్నాం. గిడ్డంగులను ఏర్పాటు చేస్తే నిమ్మ సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తారు. అకాల వర్షాల వల్ల ఈ ఏడాది దిగుబడి పూర్తిగా తగ్గింది. ప్రభుత్వం నిమ్మ రైతులను క్రాప్ ఆధారంగా కాకుండా బీమా సౌకర్యం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుంది.

- వెన్నపూస రాజకుమారెడ్డి, రైతు, లింగాల మండలం.

ఇంటర్ పరీక్ష విధానంపై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐఓ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కడప అర్బన్

జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 2025-26 సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సిలబస్, పరీక్ష విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారి జయసుబ్బారెడ్డి అన్నారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో శనివారం ఆర్ఐఓ టిఎన్‌వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటర్ విద్యా మండలి సిలబస్, పరీక్ష విధానంలోతెచ్చిన సమూల మార్పులపై కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపల్, అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జయసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడానికి, ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించేలా, నూతన సిలబస్ ప్రవేశ పెట్టాలని తెలిపారు. మార్చి 2026లో జరిగే పబ్లిక్ పరీక్షల విధానంలో కీలక మార్పులు అమలు కానున్నాయని చెప్పారు. ఐపిఇ 2026 పబ్లిక్ పరీక్షలలో రెండవ సంవత్సర విద్యార్థులకు పాత విధానంలోనే పరీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు మాత్రం పూర్తిగా కొత్త విధానంలో జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా పరీక్షల విధానం అమలు చేస్తామన్నారు. గణిత సబ్జెక్టుల్లో 150 మార్కులకు 1ఎ, 1బి లుగా రెండు పేపర్లు వేరువేరు రోజుల్లో ఉండేవని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గణితం ఒకే పేపర్‌గా 100 మార్కులకు ఒకే రోజు ఉంటుందని, గతంలో బాటనీ 60 మార్కులకు, జువాలజీ 60 మార్కులకు వేర్వేరు పేపర్లు, వేరువేరు రోజులకు పరీక్ష కాగా, ఈ సంవత్సరం నుంచి బయాలజీ పేరుతో ఒకే పరీక్ష 85 మార్కులకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఒకేరోజు రెండు విడివిడి సమాధాన పత్రాలలో బయాలజీ, జువాలజీకి సంబంధించిన సమాధానాలు విద్యార్థులు రాయాల్సి ఉంటుందని జయ సుబ్బారెడ్డి చెప్పారు. ఎంపీసీ విద్యార్థులు బయాలజీని అడిషనల్ సబ్జెక్టుగా, బైపిసి విద్యార్థులు గణిత సబ్జెక్టును అడిషనల్ సబ్జెక్టుగా ఎంచుకుని ఎం బైపిసి సర్టిఫికెట్‌ను పొందవచ్చని పేర్కొన్నారు. గత సంవత్సరం ఉన్న సెకండ్ లాంగ్వేజ్ స్థానంలో ఎలక్టివ్ సబ్జెక్టులుగా విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఐపిఇ 2026 పబ్లిక్ పరీక్షలను ముందస్తుగా ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందస్తు పరీక్షల వల్ల ఫలితాలను త్వరగా ప్రకటించి తదుపరి విద్యా ప్రణాళికలను సమయానుకూలంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మొదటిసారి జరుగుతున్న ఈ నూతన పరీక్షా విధానంలో పరీక్ష రోజున చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లు తీసుకోవాల్సినపలు జాగ్రత్తల గురించి వివరించారు. ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ మెరుగుపరచుకోవాలని, అన్ని కళాశాల యాజమాన్యాలు ఈ ముస్తాబు కార్యక్రమాన్ని అమలుపరచాలని తెలిపారు.



చైర్మన్‌ను సన్మానిస్తున్న గ్రంథాలయ అధికారులు

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన ఉద్యోగులు

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్‌ను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధి, ఆధునికీకరణ, ప్రజలకు మెరుగైన సేవలు, పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్ వివరించారు. గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు గ్రంథాలయాల పనివేళల మార్పు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, లైబ్రరీ సెస్ బకాయిలు చెల్లింపులు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి చైర్మన్ డి.భాను ప్రకాష్ దృష్టికి తీసుకువచ్చారు. విషయాలపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం హయాంలో కడప జిల్లాను గ్రంథాలయ వ్యవస్థలో ఒక మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, లైబ్రేరియన్స్ ఎ.కృష్ణ కిషోర్‌రెడ్డి, జింకా చంద్ర శేఖర్, కె.నవాబ్ జాన్, టి.సురేష్, పి.ఇబ్రహీం, రికార్డ్ అసిస్టెంట్స్ కిరణ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల కళ్లల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

ప్రజాశక్తి-కడప అర్బన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి, అత్యంత పారదర్శకంగా భర్తీ ప్రక్రియను పూర్తి చేసిందని ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన 13 మంది కానిస్టేబుళ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 110 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికకావడం సంతోషంగా ఉందన్నారు. కష్టపడి ఉద్యోగం సాధించిన యువతను మనస్ఫూర్తిగా అభినందిస్తూ విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట: జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 15వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు సీనియర్ న్యాయవాది రామదాసు, ఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి, జెఎసి నాయకులు సంఘీభావం తెలియజేశారు. నిరాహార దీక్షలో మామిళ్ళ శ్రీహరి, బోడగల రమణ, భరత్, కేశవులు, మహేష్, కృష్ణమూర్తి కూర్చున్నారు.

నగర అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని కమిషనర్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన సమస్యలు, జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ కడప నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు.

బిజెపి యాత్రతో టిడిపి పతనం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న అలీఖాన్

రాష్ట్రంలో మత విద్వేష బిజెపి అటల్-మోడీ సుపరిపాలన యాత్రలో తెలుగుదేశం పార్టీ పతనం ఖాయమని పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ హెచ్చరించారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బిజెపితో జతకట్టడం వల్ల ఆ పార్టీ తిరోగమనం వైపు పయనిస్తోందని ఆరోపించారు. మత విద్వేష పాలనతో భారతదేశాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబుకు పుట్టగతులు ఉండవన్నారు. రాష్ట్రంలో ఉనికి లేని సమాజ వ్యతిరేక బిజెపికి చంద్రబాబు ఊపిరి పోయడం అత్యంత దారుణమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోదర భావం, శాంతి, సామరస్యం, పరమత సహనం నిర్దేశించిన భారత రాజ్యాంగానికి పూర్తిగా బద్ధ శత్రువైన బిజెపికి పూర్తిగా చంద్రబాబు సహకారం పట్ల ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ పాల్గొన్నారు.

గాంధీ పేరు తొలగించడం దుర్మార్గం

- వ్య.కా.స జిల్లా అధ్యక్షులు శివకుమార్

ప్రజాశక్తి-బద్వేలు

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, మహాత్మా గాంధీ పేరును తొలగించి జీ రామ్ జీ అనే పేరు చేర్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని గాంధీ విగ్రహం దగ్గర సిఐటియు, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆవాజ్ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహాన్ని మంచినీటితో శుద్ధి చేసి, పూలమాల వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని ఎలా నిర్వీర్యం చేయాలని ఆలోచిస్తూ ఉందని, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడమే పనిగా పెట్టుకుని ప్రతి బడ్జెట్‌లో నిధుల కోత పెడుతుందని, నేడు ఏకంగా మహాత్మాగాంధీ పేరుని తొలగించి జీ రామ్ జీ అని పేరు చేర్చి మతపు రంగు పులుమే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2005 చట్టం ప్రకారం వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఏడాదిలో వంద రోజులు ఎప్పుడైనా పని పొందే హక్కు ఉందని, ప్రస్తుతం అది లేకుండా పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 90 శాతం నిధులు కేంద్రం 10 శాతం నిధులు రాష్ట్రం భరించేదని ప్రస్తుత మార్పు వల్ల 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా మార్పు చేశారని దీనివల్ల రూ.2,800 కోట్లు రాష్ట్రం మీద భారం పడుతుందని వారు తెలిపారు. 125 రోజులకు పని పెంచినట్లు కేంద్రం చెబుతున్న అందుకు తగ్గ నిధులను కేటాయించలేదని వారన్నారు. గ్రామీణ పేదలకు వలసల నివారణకు ఎంతగానో ఉపయోగపడే ఈ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తుందని అందులో భాగంగానే పేరు మార్పుతో పాటు అనేక వ్యతిరేక మార్పులను తెచ్చిందని విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మరింత ఉధ ృతంగా కేంద్రం మీద ఒత్తిడి తెస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు పి.చాంద్ బాషా, పట్టణ అధ్యక్షులు షేక్ సత్తార్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, కెవిపిఎస్ నాయకులు ఎస్.రాయప్ప, వృత్తిదారుల సంఘం పట్టణ కన్వీనర్ జి.నాగార్జున, నాయకులు గంప సుబ్బరాయుడు, వికలాంగుల సంఘం నాయకులు వెంకటపతి, వెంకటేష్ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం బిజెపి అవివేక చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కడుగు సత్యమయ్య అన్నారు. ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని తెలిపారు. ఉపాధి హామీ చట్టం పేరుని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చే విధంగా కేంద్రం తీసుకుని వచ్చిన చట్ట సవరణను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రయ్య, వీరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కూలీలు పాల్గొన్నారు. **ఒంటిమిట్ట (సిద్దవటం):** గాంధీ పేరును మార్చడం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు డిమాండ్ చేశారు. సిద్ధవటం ఉప తహశీల్దార్ మాధవిలతకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చలపతి, రమణ, ఓబుల ఓబులేష్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

నగరంలో మేయర్ పర్యటన

ప్రజాశక్తి-కడప అర్బన్

మార్నింగ్ విజిట్‌లో భాగంగా మేయర్ పాకా సురేష్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి నగరంలోని 27, 28, 33, 34, 35, 36వ డివిజన్లలోని కెసి కాలువ నుంచి దేవుని కడప కట్ట రోడ్డు, గౌస్ నగర్ రోడ్డు, మేకల దొడ్డి ప్రాంతాల్లో పర్యటించారు. 36వ డివిజన్‌లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పార్కును సందర్శించి వ్యాయామ పరికరాలను, పార్క్ నిర్వహణను సక్రమంగా చేపట్టాలని హార్టికల్చర్ ఎడిని ఆదేశించారు. 15వ ఫైనాన్స్ నిధులలో 33, 34, 35, 36, 27వ డివిజన్ కార్పొరేటర్లకు కేటాయించే నిధులను వారి సమ్మతి మేరకు దేవునికడప కట్ట రోడ్‌కు నిధులను ఉపయోగించి పూర్తి చేయాలని ఎస్‌ఇ చెన్నకేశవరెడ్డి, డిఇ కిరణ్ కుమార్, ఎఇ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. 28వ డివిజన్ ఆరిఫ్ ఆధ్వర్యంలో మేకల దొడ్డి స్లాటర్ హౌస్ పరిశీలించి అనంతరం మేకల దొడ్డి డ్రెయినేజీ నుంచి పోయే కాలువ నీరు శ్మశానం ద్వారా వెళ్లకుండా మార్కెట్ యార్డ్ రోడ్డు వైపు వెళ్లేందుకు ఇఇ ధనలక్ష్మి ఇఇ, డిఇతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జులు బాలస్వామిరెడ్డి, శ్రీ రంజన్‌రెడ్డి, సుబ్బరాయుడు, మాజీ వేర్ హౌస్ చైర్మన్ కరీముల్లా, వైసిపి నార్త్ జోన్ అధ్యక్షులు పవర్ అల్తాఫ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మియ్యా, పవన్‌రెడ్డి, వాసు స్థానిక నాయకులు ఫయాజ్, సద్దాం, నౌమన్, బాష, జాఫర్, అమెంటీస్ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప: యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆధ్వర్యంలో కె.ఎల్.యూనివర్సిటీలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో జిల్లాకు చెందిన వివిధ పోటీలలో విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారని స్టెప్ సిఇఒ ఐ.జె.విజయ్ కుమార్ తెలిపారు. పో యెట్రీ విభాగంలో ఎస్.హీన ఫిరసత్ ప్రథమ బహుమతి, స్టోరీ రైటిం గ్‌లో ఎం.వెంకట సాహిత్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. పోయెట్రీలో ప్రథమ స్థానం పొందిన హీన ఫిరసత్ జనవరిలో న్యూ ఢిల్లీలో జరుగే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కడప అర్బన్

పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఉమామహేశ్వరకుమార్ తెలిపారు. శనివారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,28,207 మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించామని పేర్కొన్నారు. 2103 పోలియో సెంటర్స్‌లలో పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 8,264 మంది వ్యాక్సినేటర్స్ ద్వారా 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ మీ సమీప స్కూల్స్, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు. ప్రయాణంలో ఉన్నవారు బస్సు స్టాండ్, రైల్వేస్టేషన్లలో పోలియో చుక్కలు తమ పిల్లలకి వేయించుకోవచ్చని తెలిపారు. ఆదివారము పోలియో చుక్కలు వేయించుకోనివారికి సోమ, మంగళవారం ఇంటివద్దకు వచ్చి వేస్తారని చెప్పారు. బ్యానర్లు పోస్టర్లు మండల గ్రామ స్థాయి వరకు పంపించామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, డెమో పాల్గొన్నారు.

దోమతెరలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కడప అర్బన్: ప్రేమాలయం నైట్ షెల్టర్ హోమ్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో లయన్ సభ్యులు తిమ్మాపురం తిరుపాలయ్య సహకారంతో శనివారం దోమతెరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం, చలికాలంలో దోమల ద్వారానే అనేక వ్యాధులు వస్తాయని, దోమకాటు గురికాకుండా ఉండేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గునిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, సర్వీస్ చైర్మన్ చావలయ్య, లయన్స్ మెంబర్స్ ప్రముఖ సైకాలజిస్ట్ లయన్ ఒ.వి.రెడ్డి, లయన్ ఐ.వి.రెడ్డి పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేడు యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరుబాట పట్టనున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. శనివారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పెద్దలు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా పాలన సాగిస్తామని అనేక హామీలు ఇచ్చారన్నారు. మైదుకూరులో నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, అబ్దుల్ గని, సుబ్బన్న, మహబూబ్ బాషా, శివకుమార్ రాజు, శివశంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్



డాక్టర్ శిరీషను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ రత్నమ్మ

మహిళలు యుక్త వయస్సు నుంచే ఆరోగ్య సమస్యల పైన పూర్తి అవగాహన కలిగి ఉండి అందుకు తగిన జాగ్రత్తలు వహించాలని ప్రముఖ గైనకాలజిస్ట్, లాప్రోస్కోపీ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ శిరీష రాటాల సూచించారు. శనివారం కడపలోని కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్.పి.వి.టీకాల ప్రాధాన్యత, మహిళల్లో వచ్చే పిసిఓఎస్ అవహగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు పలు ఆరోగ్య సూచనలు, నివారణ మార్గాలను వివరించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణముగా మహిళలో గర్భాశయ కేన్సర్ వ్యాధిని నివారించాలి అంటే యుక్త వయసు నుంచే ప్రతి హెచ్‌పివి టీకాలను తగినన్ని డోస్‌లను వయసు ఆధారముగా తీసుకోవాలని తెలిపారు. పిసిఓఎస్ సమస్యల నుంచి తమను తాము రక్షించుకునేందుకు ప్రతి విద్యార్థిని ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. తాము నిర్వహిస్తున్న అర్జున్ మల్టీ స్పెషాలిటీ హాస్పటిల్‌లో సామన్య ప్రజలకు అందుబాటులో ఉండే లాగా అన్ని ఆధునిక వైద్య సౌకర్యాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమములో ఎంబిఎ విభాగ ప్రధాన ఆచార్యులు, ప్రిన్సిపల్ రత్నమ్మ, విభాగాధిపతి రమణ, ఇతర ఆచార్యులు, 500 పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.

నిరసన సెగ

ప్రజాదృష్టి

జిల్లాలో నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరిట తమ వందిమాగదుల పరం చేయడం, ఇళ్లు లేనివారికి ఇళ్లను కేటాయించాలని కోరుతూ వామపక్షాలు నిరసన సెగ అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రంలోని నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరం చేయడాన్ని నిరసిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన లభించింది. కడప, అన్నమయ్య జిల్లాలోని పులివెందుల, మదనపల్లి మెడికల్ కళాశాలలు సైతం పిపిపి బారిన పడుతున్న సంగతి తెలిసిందే. కూటమి సర్కారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మెడికల్ కళాశాలలపై కన్నువేసిన సంగతి తెలిసిందే. నిధులు లేవనే పేరిట నూతన మెడికల్ కళాశాలలను కైవసం చేసుకోవడంపై దృష్టి సారించడంపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. వైసిపి చేపట్టిన సంతకాల సేకరణ, మెడికల్ కళా శాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా స్పందిస్తున్న ప్రశ్నలను కౌంటర్ చేయడానికి పార్లమెంట్‌లో చేసిన పిపిపి విధానం నివేదికలను ఉటంకించడం విడ్డూరాన్ని తలపిస్తోంది. రాష్ట్రంలోని కూటమి సర్కారు విద్య, వైద్య రంగాల్లో పిపిపి విధానాన్ని మినహాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నెల 18, 19వ తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కడప జిల్లాలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థ అందరి దృష్టినీ ఆకర్షించింది. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం వరకు బాగానే ఉంది. జిల్లాలోని 36 మండల కేంద్రాలలోని స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నుంచి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని తరలించడం వరకు బాగానే ఉంది. పాఠశాలలపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న స్థానిక వంటసిబ్బంది పరిస్థితేమిటనే ప్రశ్నకు సమా ధానాన్ని వెతకాల్సిన అవసరం ఏర్పడింది. మండల కేంద్రాల్లోని స్మార్ట్‌కిచెన్ కేంద్రం నుంచి సుమారు ఏడు కి.మీ నుంచి 10 కి.మీ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలకు వేడి ఆహారాన్ని సకాలంలో తరలించడం ఎంతవరకు సాధ్యమనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. కొన్ని ఇబ్బందులను, పరిమితులను సైతం అధిగమించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే సంగతిని గ్రహించాలి. జిజిహెచ్‌లోని పారిశుధ్య సిబ్బందిని తొలగించడంపై సిఐటియు ఉద్యమిస్తోంది. ఈమేరకు ప్రతి సోమవారమూ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేస్తూనే ఉంది. జిల్లా అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్‌గా మానవతా దృక్పథంతో స్పందించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. జిఒల పేరుతో 15 ఏళ్లుగా పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఉన్నపళంగా తొలగించడం ఎంతవరకు సబబో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి


సభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు డిసిఎల్ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. ఆ మేరకు శనివారం ఆయన ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం నుంచి డిసిఎల్ కల్యాణమండపం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. సమావేశ మందిరంలో ప్రతినిధుల సభ, భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలు, నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, మైదుకూరు మండల ప్రధాన కార్యదర్శి బి.శేఖర్, జిల్లా కౌన్సిలర్ వనమాల రాము పాల్గొన్నారు.

నేడు దువ్వూరులో ఎమ్మెల్యే 'పుట్టా' పర్యటన

ప్రజాశక్తి - దువ్వూరు

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం దువ్వూరులో పర్యటించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు బోర్‌రెడ్డి రమణారెడ్డి తెలిపారు. దువ్వూరు మూడు రోడ్ల కూడలిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ, చింతకుంట పంచాయతీ అరుంధతి నగర్‌లో శ్మశాన వాటికకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

కడప నగరంలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లాలో మొదటి బహుమతి పొందినట్లు హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో సైన్స్ ఫెయిర్ జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పరమేశ్వరరెడ్డి, ఫాజిల్ పరిశ్రమలు నుండి వెలువడే కార్బన్‌ను శుద్ధి చేసి వాతావరణంలోకి పంపే పరికరాన్ని తయారు చేశారు. ఈ ప్రయోగం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని హెచ్‌ఎం తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో పాఠశాల పేరును జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు సైన్స్ ఉపాధ్యాయుల కృషి ఉందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఖోఖోలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - దువ్వూరు

ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 18, 19న జరిగిన అంతర కళాశాల పోటీలలో శ్రీలక్ష్మి శ్రీనివాస డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బీఎస్సీ కెమిస్ట్రీ చదువుతున్న షేక్ మక్తుంసాబ్, షేక్ అబ్దుల్ కలాం ఖోఖో క్రీడా విభాగంలో సౌత్ జోన్‌కు ఎంపికయ్యారు. వీరు యోగి వేమన యూనివర్సిటీ తరపున అంతర్ యూనివర్సిటీ కళాశాల పోటీల్లో పాల్గొంటారు. ఆ కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎం.రామచంద్రారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, కోచ్ కె.కన్నయ్య అభినందించారు. రాబోయే రోజుల్లో కళాశాలకు, యూనివర్సిటీకి, తల్లిదండ్రులకు పేరు తేవాలని వారు కోరారు.


పంట నమోదును పర్యవేక్షిస్తున్న జెడి చంద్రనాయక్

రబీ పంటల సాగు నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

రబీ సీజన్‌లో సాగుచేసిన పంటల వివరాలను తప్పక నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పల్లవోలు గ్రామం వద్ద రబీలో సాగైన పంటలను ఆయన సందర్శించారు. రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటలు విస్తారంగా సాగయ్యాయన్నారు. రైతులకు పంట నమోదు గురించి సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. రైతులు పరిమితి మేరకే ఎరువులు, క్రిమిసంహారిక మందులు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఎడిఎ కృష్ణమూర్తి, క్షేత్రస్థాయి సిబ్బంది సుష్మ, సురేష్, రైతులు పాల్గొన్నారు.

లైంగిక దాడులపై సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మహిళలపై లైంగిక దాడులు జరిగితే అలాంటి వాటిని పోలీసులకు, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సిఐ నర్సింహులు సూచించారు. మండలంలోని తాళ్ళపల్లె వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం సచివాలయాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు లైంగిక వేధింపులు, పోక్సో చట్టం, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా చట్టాలపై విద్యార్థులు మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళల కోసం ప్రత్యేకంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. చదువుపైనే దృష్టి పెట్టాలని విద్యార్థులను కోరారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ లక్ష్మిదేవి, పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, డాక్టర్ నిహారిక, డాక్టర్ పృథ్వీకుమార్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా బేగం, సూపర్‌వైజర్లు అరుణదేవి, అంకయ్య, సిహెచ్‌ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, మహిళ పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ నర్సింహులు

పారదర్శకంగా అంగన్వాడీ సేవలు : ఎమ్మెల్యే


అంగన్వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే 'పుట్టా'

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

అంగన్వాడీ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ నమోదు ప్రక్రియను ప్రారంభించిందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మైదుకూరు ఎంపిడిఒ సభా భవనంలో శనివారం ఆయన అంగన్వాడీ కార్యకర్తలకు, సిబ్బందికి సెల్‌ఫోన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ నమోదు ప్రక్రియ ద్వారా సేవలు మరింత మెరుగు పడతాయని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 5 ఏళ్లలోపు పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది చేతిలో ప్రజల ఆరోగ్యం ఉందన్నారు. అంగన్వాడీ సిబ్బంది తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. తక్కువ వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పని ఒత్తిడి పెరిగిందని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ రంగ స్వామి, రాష్ట్ర వేతన కమిటీ డైరెక్టర్ దాసరి బాబు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు భీమయ్య, టిడిపి నాయకులు ధనపాల జగన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, అంగన్వాడీ సిడిపిఓలు శ్రీదేవి, ముంతాజ్ బేగం, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. మైదుకూరు పట్టణంలోని మేధా డిఫెన్స్ అకాడెమీలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. 15 కంపెనీలు పాల్గొనేందుకు వచ్చాయన్నారు. 860 ఉద్యోగాల కల్పన లక్ష్యంకాగా 506 మంది నిరుద్యోగులు జాబ్‌మేళాకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగం చేసి తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషించుకోవాలన్నదే ఆశయంగా ఉంటుందన్నారు. ఉద్యోగం చేయాలన్న పట్టుదల ఉన్నప్పుడే ఉద్యోగం సాధించగలమన్నారు. నిరుద్యోగులను పరిశ్రమ ప్రతినిధులు అప్లికేషన్ తీసుకున్న వెంటనే సరిపడతారా లేదా అన్నది చూసుకోవాలన్నారు. నిరుద్యోగులను తిప్పుకునే పద్ధతి మంచిది కాదన్నారు. ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామన్నారు. కార్యక్ర మంలో మేధా కళాశాల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు, మున్సిపల్ కమి షనర్ రంగస్వామి, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ డైరెక్టర్ దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎన్ శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

మైదుకూరు మున్సిపాలిటిని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మున్సిపాలిటీలో రూ.69 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యేశంకుస్థాపన చేశారు. కడప రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద రూ.40 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. 5వ వార్డులో రూ.6 లక్షల సీసీ రోడ్డు, రూ.5 లక్షల డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. అనంతరం 7వ వార్డులో రూ.18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.

పరిశుభ్రత ప్రగతికి సోపానం


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎఆర్ పోలీసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని ఎఆర్ అదనపు ఎస్‌పి బి.రమణయ్య పేర్కొన్నారు. ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. క్రమశిక్షణతో, మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

గోపవరం : గోపవరం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపిడిఒ సురేష్‌బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్‌బాబు స్వచ్ఛతపై స్లోగన్లు నినదిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. బేతాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పి.పి.కుంట గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హసీనా, సెక్రటరీ విజయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని ఎంపిడిఒ రాధాకృష్ణవేణి సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో పరిశుభ్రత, పర్యావరణ స్థిరత్వంపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం పరిసరాల శుభ్రతపై పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒలు వీరభద్రుడు, భానుప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసింహులు, ఎపిఒ గంగయ్య, వెలుగు సిసి రామాంజనేయ రెడ్డి, విఒఏలు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

దువ్వూరు : దువ్వూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎఎస్ఐలు సుబ్బయ్య, భూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

వేముల : పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపిడిఒ గంగాదేవి, టిడిపి సీనియర్ నేత పేర్ల శేషారెడ్డి సూచించారు. మండల కేంద్రంలో అధికారులు పర్యా వరణంపై ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ గంగాదేవి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒలు కుమార్ రంగయ్య, కృష్ణయ్య, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, నేతలు పాల్గొన్నారు.



స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

అనుమతుల్లేని గుడారాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పర్యాటక ప్రాంతమైన గండికోటలో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న గుడారాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలు, రాష్ట్రాలు నుండి వందల సంఖ్యలో పర్యాటక ప్రాంతం గండికోటను, చుట్టుప్రక్కల అందాలను తిలకించడానికి వస్తుంటారని తెలిపారు. వీకెండ్ సమయాల్లో ఎక్కువ మంది యువత, కుటుంబాలతో పర్యాటకులు వస్తుంటారన్నారు. దీన్ని ఆసరా చేసుకుని కొంతమంది అనుమతులు లేకుండా రిసార్టులు, టెంట్‌లు నిర్మిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై జిల్లా పర్యాటక శాఖ, పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతు న్నామన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివకుమార్

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి తెలిపారుర. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శనివారం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. 86 మంది లబ్ధిదారులకు రూ.59,89,395 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు సాగుతోందన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడమేప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సీతంపల్లె చంద్ర, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, కంకర గౌస్, నూరి, పోసా భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కొడతాల సూర్యనారాయణ రెడ్డి, తలారి పుల్లయ్య, బేపారి ఆరీఫ్, సానా వెంకట సుబ్బారెడ్డి, బాబు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

'చేనేత' జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 22న సోమవారం జమ్మలమడుగు పట్టణంలో నిర్వహిస్తున్నామని, వాటిని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారాయణ, జిల్లా కార్యదర్శి డక్కా ఓబులేసు పిలుపునిచ్చారు. ఆమేరకు ప్రొద్దుటూరులోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘం మహాసభ సందర్భంగా సోమవారం ఉదయం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం నుండి ర్యాలీ నాగుపకట్ట వీధి శివ ఫంక్షన్ హాల్ వరకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో జ్యోతి కర్నూల్ రాజేశ్వరి పట్టే వసంత పి.బాలసుబ్బయ్య పాల్గొన్నారు.



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న భారతి సిమెంట్ ప్రతినిధులు

తిప్పలూరు అభివృద్ధికి విశేష కృషి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

సమీప ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా తిప్పలూరు ప్రగతికి భారతి సిమెంట్ పరిశ్రమ నుంచి విశేష కృషి లభిస్తోందని భారతి సిమెంట్ పరిశ్రమ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి తెలిపారు. సిమెంట్ పరిశ్రమ తరపున నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు శనివారం అందజేశారు. తిప్పలూరు గ్రామ సచివాలయంలో చీఫ్ మేనేజర్ భార్గవరెడ్డి, భారతి సిమెంట్ సిఎస్ఆర్ హెడ్ నితీష్వర్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతలకు కృషి చేస్తున్నామన్నారు. పెయిడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నూరు రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా ఉచిత వైద్య, ఉచిత రక్త పరీక్షలు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వ్యవసాయ సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డి, పెయిడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, భారతి సిమెంట్ సిఎస్ఆర్ వింగ్ మదన్‌రెడ్డి, ఎయిడ్ సంస్థ డైరెక్టర్ చలపతిరావు, అడ్వైజర్ రవీంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయభాస్కరరావు, సూపర్వైజర్ ఆదినారాయణ రెడ్డి, టైలరింగ్ శిక్షకురాలు ఈశ్వరమ్మ, మొబిలైజర్ రామతులసి, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - వేముల

మండల వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశామని శనివారం వైద్యాధికారులు డాక్టర్ శరణ్య, డాక్టర్ అఫ్రిన్ తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు అయిదేళ్లలపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో 32 పిపిఐ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. హై రిస్క్ ప్రాంతాల్లో ఒక మొబైల్ వాహనం ద్వారా 2,495 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాటు చేశామన్నారు.


ద్విచక్ర వాహనదారులకు సూచనలిస్తున్న సిఐ రమణారెడ్డి

అనుమతిలేని వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

అనుమతిలేని, కాలం చెల్లిన వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సిఐ రమణారెడ్డి హెచ్చరించారు. నెంబర్‌లేని 14 ద్విచక్ర వాహనాలను శనివారం ఆయన స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, అర్హత పత్రాలు లేని వాహనాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పక ధరించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - వేముల

బైక్ నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. స్థానిక కడప-పులి వెం దుల ప్రధాన రహదారి గొందిపల్లె క్రాస్ వద్ద శనివారం సాయంత్రం ఎస్ఐ వాహనాలను సిబ్బందితో తనిఖీ చేశారు. ముందుగా వాహనదారులకు అవ గాహన కల్పించారు. వాహనాలకు సంబంధించి సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

అభివృద్ధికి ఆదాయ వనరులను గుర్తించాలి


సూచనలిస్తున్న ఎంపిడిఒ వీరకిషోర్


ప్రజాశక్తి - చాపాడు

పంచాయతీల ఆదాయ వనరులు గుర్తించేందుకు సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ వీరకిషోర్ సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పం చాయతీలు సొంత వనరుల ఆదా యాన్ని మెరుగుపరచడానికి వ్యూహాలు, సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై శిక్షణ ఉప యోగపడుతుందన్నారు. ఒక్కో గ్రామపంచాయతీలో ఓ రకమైన ఆదా య వనరులు ఉంటాయని, వాటిని గుర్తించాలన్నారు. స్వామిత్ర సర్వే పూర్తి స్థాయిలో నిర్వహిం చాల న్నారు. కార్యక్రమంలో ఏఓ రామానుజం, డిప్యూటీ ఎంపి డిఒ హరి నాథ్, జిఎస్ డబ్ల్యూఒ డి.రత్నరాజు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసి స్టెంట్స్, విలేజ్ సర్వేయర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ముద్దనూరు : గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఒ రాధాకృష్ణవేణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో శనివారం ఎంపిడిఒ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ సహాయకులు, విఆర్‌ఒలు, సర్వేయర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులు, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ, స్వామిత్వ, ఇతర సాంకేతిక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ వీర భద్రుడు, సచివాలయాల డిప్యూటీ ఎంపిడిఒ భాను ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి

వేంపల్లె : ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ వేమవరం వైద్యనాథ్ ప్రజలకు మరింత సేవలు అందించాలని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి సూచించారు. వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యనాథ్ సేవలు అందిస్తూ ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియ మితులవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయనను తులసిరెడ్డి, ఆ పార్టీ నాయకులు సన్మానించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగ రాజు పాల్గొన్నారు.


డాక్టర్ వైద్యనాథ్‌ను సన్మానిస్తున్న తులసిరెడ్డి, నాయకులు